GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణ దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు



సోమవారం 07-09-2026 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

## స్టీరింగ్ నుంచి స్టెతస్కోప్ వరకు.. 'తండ్రి త్యాగగాథ'

- డ్రైవింగ్ చేస్తూ కూతురి వైద్య కలను నిజం చేసిన తండ్రి
- గ్రామీణ వైద్యుడు రమేష్ కష్టం
- ఎంబీబీఎస్ చదువుతున్న అంజలి విజయ ప్రస్థానం
- రూపాయి రూపాయి కూడబెట్టి కూతురి భవిష్యత్తుకు బాటలు వేసిన తండ్రి
- నేటి విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తున్న తండ్రీకూతుళ్ల కథ

# యూట్యూబర్ నందన అరెస్టు

శంషాబాద్ రూరల్, సెప్టెంబర్ 7 : యూట్యూబర్ నందనను శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ఇమిగ్రేషన్ అధికారులు అరెస్టు చేశారు. లండన్‌లో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ.. పలువురి నుంచి భారీగా డబ్బు వసూలు చేసినట్లు నందన దంపతులపై ఆరోపణలున్నాయి. ఈ వ్యవహారంలో కేసు నమోదు కావడంతో ఏపీలోని ఇబ్రహీంపట్నం పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ మేరకు లుక్అవుట్ నోటీసులు జారీ చేశారు. సోమవారం నందన లండన్ నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు రావడంతో ఆమెను గుర్తించిన ఇమిగ్రేషన్ అధికారులు ..అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ఇబ్రహీంపట్నం పోలీసులకు అప్పగించారు.






## మహేశ్వరం తహసీల్దార్ కార్యాలయంలో అసలు ఏం జరుగుతుంది....?

### నెలలు గడుస్తున్నా కదలని దరఖాస్తులు- నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులు

### ఆవేదన వ్యక్తం చేస్తున్నా బాధితులు...!

**మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్)**

రంగారెడ్డి జిల్లా:మహేశ్వరం మండల తహసీల్దార్ (ఎం ఆర్ వో ) కార్యాలయంలో పేద, మధ్యతరగతి ప్రజలు పెట్టుకున్న దరఖాస్తులు నెలల తరబడి పెండింగ్‌లో ఉంటున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.జివో 58 కింద పట్టాల క్రమబద్ధీకరణ, ఇంటి పట్టాలు, కుల, ఆదాయ, నివాస ధృవీకరణ పత్రాలు, మ్యుటేషన్, పహాణీ తదితర అంశాల కోసం రోజూ వందలాది మంది రైతులు, మహిళలు మండల కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు.

మిగతా 2లో

## పుసుకుపల్లి ఇసుక క్వారీ.. ఎవరి పర్యవేక్షణలో?

- పుసుకుపల్లిలో తెరవెనుక వ్యవహారాలపై చర్చ
- లోడింగ్ నుంచి రవాణా వరకు పర్యవేక్షణపై ప్రశ్నలు
- అధికారుల తనిఖీలు నామమాత్రమేనా?
- అధికారుల పర్యవేక్షణపై ప్రశ్నలు

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని పుసుకుపల్లి ఇసుక క్వారీ వ్యవహారం మరోసారి చర్చనీయాంశంగా మారింది. ఇసుక తవ్వకాలు, లోడింగ్, రవాణా ప్రక్రియలో ప్రభుత్వ నిబంధనలు ఎంతవరకు అమలవుతున్నాయనే అంశంపై స్థానికంగా పలు ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇప్పటికే ఇసుక క్వారీల నిర్వహణపై అనేక సందేహాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో పుసుకుపల్లి క్వారీపై కూడా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

మిగతా 2లో



# స్టీరింగ్ నుంచి స్టెతస్కోప్ వరకు.. ‘తండ్రి త్యాగగాథ’



**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** కలలు కనడం మాత్రమే కాదు.. ఆ కలలను సాకారం చేసేందుకు పట్టుదలతో ముందుకు సాగితే విజయం తప్పక సొంతమవుతుందని నిరూపిస్తున్నారు ఓ తండ్రీకూతుళ్లు. ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా వెనుకడుగు వేయకుండా, తన కూతురిని ఉన్నత చదువులు చదివించి వైద్యురాలిగా చూడాలన్న తండ్రి సంకల్పం ఇప్పుడు ఒక స్ఫూర్తిదాయక కథగా మారింది. గ్రామీణ వైద్యుడిగా ప్రజలకు సేవలందిస్తున్న రమేష్ తన కూతురు అంజలికి మంచి భవిష్యత్తు అందించాలన్న లక్ష్యంతో ఎన్నో కష్టాలను ఎదుర్కొన్నారు. కుటుంబ బాధ్యతలతో పాటు కూతురి చదువు ఖర్చులను భరించడం అంత సులభం కాకపోయినా.. ఆమె చదువుకు ఎక్కడా ఆటంకం కలగకూడదన్న ఉద్దేశంతో నిరంతరం శ్రమించారు.

**స్టీరింగ్ పట్టిన చేతులు.. కూతురి భవిష్యత్తును తీర్చిదిద్దాయి**

తన వృత్తితో వచ్చే ఆదాయం మాత్రమే సరిపోదని భావించిన రమేష్.. డ్రైవింగ్ చేస్తూ అదనపు ఆదాయం సంపాదిస్తూ, వచ్చిన ప్రతి రూపాయినీ కుటుంబ అవసరాలు, ముఖ్యంగా కూతురి విద్య కోసం వినియోగించారు. రోజంతా శ్రమ.. కుటుంబ బాధ్యతలు.. మరోవైపు కూతురి చదువు ఖర్చులు.. ఇలా ఎన్నో సవాళ్లు ఎదురైనా రమేష్ వెనుకడుగు వేయలేదు. “నా కూతురు బాగా చదువుకోవాలి.. ఒక మంచి డాక్టర్ కావాలి” అనే ఆశయమే ఆయనకు బలంగా మారింది. రూపాయి రూపాయి కూడబెట్టి, తన కష్టార్జితాన్ని కూతురి చదువుకు ఖర్చు చేస్తూ అంజలిని ముందుకు నడిపించారు. తండ్రి కష్టాన్ని అర్థం చేసుకున్న అంజలి కూడా చదువుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి తన లక్ష్యాన్ని చేరుకునే దిశగా అడుగులు వేస్తోంది.

**తండ్రి కలను నిజం చేస్తున్న అంజలి**

రమేష్ కష్టానికి ప్రతిఫలంగా ఆయన కూతురు అంజలి ప్రస్తుతం ఉన్నత విద్యను అభ్యసిస్తోంది. వైద్య విద్య అనేది క్రమశిక్షణ, నిరంతర శ్రమతో కూడుకున్నదే. అయినప్పటికీ అంజలి పట్టుదలతో చదువుతూ తన తండ్రి కలను నిజం చేసే దిశగా ముందుకు సాగుతోంది. భవిష్యత్తులో వైద్యురాలిగా ఎదిగి ప్రజలకు సేవ చేయాలన్న లక్ష్యంతో అంజలి విద్యాభ్యాసాన్ని కొనసాగిస్తోంది.

**తండ్రి త్యాగం.. కూతురి విజయం**

అంజలి కథలో ప్రత్యేకంగా కనిపించేది ఆమె చదువు మాత్రమే కాదు.. ఆమె వెనుక నిలిచిన తండ్రి రమేష్ చేసిన త్యాగం. తనకు వచ్చిన అవకాశాలను మాత్రమే కాకుండా.. తన కూతురికి మంచి అవకాశాలు రావాలని కోరుకున్న తండ్రి రమేష్, కష్టపడి సంపాదించిన ప్రతి రూపాయినీ అంజలి భవిష్యత్తు కోసం పెట్టుబడిగా మార్చారు. ఒకవైపు గ్రామీణ వైద్యుడిగా సేవలు చేస్తూ.. మరోవైపు డ్రైవింగ్ చేస్తూ.. కుటుంబాన్ని నడిపిస్తూ.. కూతురి చదువుకు అండగా నిలిచిన రమేష్ పట్టుదల అభినందనీయం.

**విద్యార్థులకు ఓ సందేశం..!!**

అంజలి ప్రయాణం నేటి విద్యార్థులకు ఒక ముఖ్యమైన సందేశాన్ని ఇస్తోంది. పరిస్థితులు ఎలా ఉన్నా లక్ష్యం స్పష్టంగా ఉంటే ముందుకు సాగవచ్చు. తల్లిదండ్రుల కష్టాన్ని అర్థం చేసుకుని చదువుపై దృష్టి పెడితే సాధించలేనిది ఏదీ లేదనే విషయాన్ని అంజలి నిరూపిస్తోంది. అదే సమయంలో పిల్లల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు పడే కష్టం ఎంత గొప్పదో రమేష్ జీవితం చాటిచెబుతోంది.

**ప్రతి తండ్రి కలకు.. ఓ అంజలి కావాలి**

కూతురి కోసం తండ్రి పడిన ప్రతి కష్టం.. ఒకరోజు ఆమె విజయంగా మారినప్పుడు విలువైనదవుతుంది. రమేష్ చేతుల్లోని స్టీరింగ్.. కేవలం వాహనాన్ని మాత్రమే నడపలేదు.అది తన కూతురు అంజలి భవిష్యత్తును కూడా ముందుకు నడిపించింది. నేడు ఎంబీబీఎస్ చదువుతున్న అంజలి.. రేపు వైద్యురాలిగా ఎదిగి ప్రజలకు సేవ చేస్తే, ఆమె విజయం వెనుక నిలిచిన తండ్రి రమేష్ కష్టం కూడా అంతే గొప్పగా గుర్తుండిపోతుంది. తండ్రి చెమటకు.. కూతురి చదువు రూపంలో వచ్చిన ప్రతిఫలం ఇది.

**రమేష్ కష్టం.. అంజలి కల..**

**తండ్రీకూతుళ్ల ఈ ప్రయాణం.. ప్రతి విద్యార్థికి ఆదర్శం.**

# ప్రతిపక్షం గొంతు నొక్కే కుట్ర.. కాంగ్రెస్‌పై బీఆర్ఎస్ ఫైర్



ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తున్నారు: మాద్రి పృథ్వీరాజ్

**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 07:** అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యేందుకు వెళ్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల పట్ల ప్రభుత్వం, పోలీసులు వ్యవహరించిన తీరును నిరసిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పటాన్‌చెరు అంబేద్కర్ సర్కిల్ వద్ద జాతీయ రహదారిపై సోమవారం ధర్నా నిర్వహించారు. ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి పిలుపు మేరకు జరిగిన ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గూడెం మధుతో కలిసి బీఆర్ఎస్ నాయకుడు మాద్రి పృథ్వీరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పృథ్వీరాజ్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేల పట్ల పోలీసులు వ్యవహరించిన తీరు సిగ్గుచేటని మండిపడ్డారు. రాజ్యాంగబద్ధంగా నల్ల దుస్తులు ధరించి అసెంబ్లీకి హాజరు కావడం నేరమా? అని ప్రశ్నించారు. ప్రతిపక్ష ప్రజాప్రతినిధుల హక్కులను అడ్డుకోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమన్నారు. నిరసన తెలిపే హక్కును కాలరాసే ప్రయత్నాలను బీఆర్ఎస్ తీవ్రంగా ఖండిస్తుందని, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని ప్రజలు గమనిస్తున్నారని, సమయం వచ్చినప్పుడు తగిన సమాధానం చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, ఎంపీఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.






# ఆరు గ్యారంటీలను అటకెక్కించిన రేవంత్ సర్కార్

**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 07:** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలు, ఇతర హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ నాయకులు సోమవారం అమీన్‌పూర్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్‌కుమార్‌కు వినతిపత్రం సమర్పించారు. భారతీనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్‌రెడ్డి, రామచంద్రాపురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్యతో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు డీసీని కలిసి ప్రజా సమస్యలను వివరించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటి అమలులో కాలయాపన చేస్తోందని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. రైతుభరోసా, కౌలు రైతులకు ఆర్థిక సాయం, రైతు కూలీలకు భరోసా, మహాలక్ష్మి పథకం, నిరుద్యోగులకు ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి, విద్యార్థులకు విద్యాభరోసా, పెన్షన్ల పెంపు, ఆటో కార్మికులకు ఆర్థిక సాయం తదితర హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు ఇచ్చిన హామీలను సైతం నెరవేర్చాలని కోరారు. హామీల అమలు జరిగే వరకు ప్రభుత్వంపై ప్రజాక్షేత్రంలో ఒత్తిడి కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జగన్నాథ్‌రెడ్డి, పరమేష్‌యాదవ్, భాస్కర్ ముదిరాజ్, బూన్, పాటి సత్యనారాయణ, దేవేంద్రచారి, ఐలేష్‌యాదవ్, ప్రమోద్‌గౌడ్, నర్సింహ, జంగయ్య యాదవ్, అజీముద్దీన్, గౌస్, ఖుతుబుద్దీన్, సురేందర్, చిన్న దిలీప్‌సింగ్ పాల్గొన్నారు.

# పైసల్ కొట్టు... సర్టిఫికెట్లు పట్టు...?

ఆన్‌లైన్‌లో పెట్టి నెలలు గడుస్తున్నా ఎలాంటి సమాచారం లేదని బాధితులు వాపోతున్నారు. ముఖ్యంగా రావిర్యాల, తుక్కుగూడ, దేవేందర్ నగర్ కాలనీ వంటి ప్రాంతాల ప్రజలు తమ పాత జీవో 58 పట్టాలకు, ఇతర భూమి రికార్డులకు సర్టిఫైడ్ కాపీ ఇవ్వమని అడిగితే ఎం ఆర్ వో కార్యాలయ సిబ్బంది వెతకడానికి బద్ధకం అన్నట్లుగా “రికార్డు లేవు అని రాసి ఇస్తాం, తీసుకోండి” అని నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారని తీవ్ర ఆరోపణలు వస్తున్నాయి. ఉదయం నుండి సాయంత్రం వరకు కార్యాలయం ముందు పడిగాపులు కాస్తున్నా తహసీల్దార్ అందుబాటులో ఉండరు. సిబ్బంది సరైన సమాధానం ఇవ్వరు.. రికార్డు రూంలో వెతకాల్సిన బాధ్యత వారిదే అయినా, వెతకకుండానే లేవు అని నివేదిక రాసి ఇస్తాం అంటున్నారు అని పలువురు రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

**అంత దళారుల రాజ్యం.**

సామాన్యుల దరఖాస్తులు కదలకపోయినా, దళారుల ద్వారా వచ్చే పనులు మాత్రం వేగంగా జరుగుతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. దీంతో పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి పథకానికి దరఖాస్తు చేసుకున్న వారికి కూడా ఇదే పరిస్థితి ఎదురవుతోందని స్థానికులు అంటున్నారు.జిల్లా కలెక్టర్, ఆర్ డి వో (హైదరాబాద్ ఈస్ట్) ఉన్నతాధికారులు వెంటనే స్పందించి మహేశ్వరం ఎం ఆర్ వో కార్యాలయంలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి, సర్టిఫైడ్ కాపీల కోసం రికార్డులు వెతకకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



## ప్రజా సమస్యల పరిష్కారం కోసం బి ఆర్ ఎస్ నిరంతరం పోరాటం

**బిఆర్ఎస్ పార్టీ మల్కాజిగిరి నాయకులు**

క్రైమ్ మిర్రర్, మల్కాజిగిరి :ప్రజా సమస్యల పరిష్కారం కోసం బిఆర్ఎస్ పార్టీ నిరంతరం ప్రజల పక్షాన పోరాటం కొనసాగుతుందని మల్కాజిగిరి బిఆర్ఎస్ పార్టీ నాయకులు తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు పిలుపు మేరకు మల్కాజిగిరి శాసనసభ్యులు శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాలతో సోమవారం మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని మల్కాజ్గిరి డివిజన్,గౌతమ్ నగర్,ఈస్ట్ ఆనందబాగ్,మిర్జల్గూడ డివిజన్ ల బిఆర్ఎస్ నాయకులు మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయం వరకు వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల విఫల పాలనపై నిరసన కార్యక్రమాల్లో భాగంగా 420 హామీల అమలు పై మల్కాజిగిరి "ప్రజా వాణి" లో జోనల్ కమీషనర్ సంచిత్ గంగ్వార్ ను కలిసి వినతి పత్రం ను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మల్కాజిగిరి నియోజకవర్గం ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్య, వీధి దీపాలు, బస్తీ దవాఖాన ఏర్పాటు, వృద్ధులకు పింఛన్లు,తదితర సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో మాజీ కార్పొరేటర్ జగదీశ్ గౌడ్, మేకల సునీత రాము యాదవ్, బిఆర్ఎస్ నాయకులు జేఏసీ వెంకన్న, రాము యాదవ్, చిన్న యాదవ్, టిఆర్ఎస్వి సర్సింగ్, ప్రభాకర్ గౌడ్, కేబుల్ రమేష్,సతీష్,సుధాకర్,కోటేష్,శ్రీకాంత్,నవీన్,ఇబ్రహీం,కిట్టు, ఉపేందర్, అనితలక్ష్మి ఆనంద్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తాతా మధును తక్షణమే బర్తరఫ్ చేయాలి



క్రైమ్ మిర్రర్,మంగపేట: దళిత బిడ్డ తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ పై బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ తాతా మధు అసభ్య పదజాలం ఉపయోగించడం ప్రజాస్వామ్యానికే అవమానమని దళిత సమాజ ఆత్మగౌరవాన్ని కించపరిచే వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని ములుగు జిల్లా ఎస్సి,ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ నరేందర్ అన్నారు.ఆయనను శాసనమండలి నుంచి తక్షణమే బర్తరఫ్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.బీఆర్ఎస్ పార్టీకి దళితులు అంటే చిన్న చూపని కేవలం దళితుడు సభాధ్యక్షుడుగ ఉన్నాడనే విషయాన్ని జీర్ణించుకోలేక మొదటి నుండి దాడులు చేస్తూనే ఉన్నారని ఇదేనా కేసీఆర్ నేర్పిన నీతి అని ఎద్దేవ చేశారు.ఈ వ్యాఖ్యలను రాజకీయ నాయకుల మధ్య జరిగిన వివాదంగా చూడకూడదని, దళితుల ఆత్మగౌరవాన్ని, రాజ్యాంగం కల్పించిన సమానత్వ స్ఫూర్తిని గౌరవించాల్సిన బాధ్యత లేకుండా వ్యవహరించిన తాతా మధు పై అట్రాసిటీ కేసు నమోదు చేసి ఎమ్మెల్సీ పదవి నుండి తొలగించాలని కోరారు.

# ఎమ్మెల్యేను అరెస్టు చేస్తారా..? ఇదేనా ప్రజాస్వామ్యం!

**అసెంబ్లీకి వెళ్లకుండా హరీశ్‌రావును అడ్డుకోవడం దుర్మార్గం**

**కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై యరుగండ్లపల్లి సర్పంచ్ వల్లంల సంతోష్ యాదవ్ ఫైర్**

మర్రిగూడ(క్రైమ్ మిర్రర్): ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధిని అసెంబ్లీకి వెళ్లకుండా అడ్డుకుని, అరెస్టు చేయడం ప్రజాస్వామ్య విలువలను అవమానించడమేనని, మర్రిగూడ మండలం యరుగండ్లపల్లి సర్పంచ్ వల్లంల సంతోష్ యాదవ్ తీవ్రంగా విమర్శించారు. మాజీ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావును, పోలీసులు అదుపులోకి తీసుకున్న ఘటనను ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనపై సంతోష్ యాదవ్ మాట్లాడుతూ.. ప్రజల చేత ఎన్నుకోబడిన ఎమ్మెల్యేకు అసెంబ్లీలో ప్రజా సమస్యలను ప్రస్తావించే హక్కు ఉందన్నారు. ప్రతిపక్ష నేతలను సభకు వెళ్లకుండా అడ్డుకోవడం ద్వారా ప్రభుత్వం ప్రజల గొంతును అణిచివేసే ప్రయత్నం చేస్తోందనే అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించడం ప్రతిపక్షాల బాధ్యతని సంతోష్ యాదవ్ అన్నారు. ప్రజా సమస్యలు, ప్రభుత్వ విధానాలపై ప్రశ్నించే నాయకులను, పోలీసు చర్యలతో అడ్డుకోవడం సరైన విధానం కాదన్నారు. అధికార పక్షానికి ఒక న్యాయం.. ప్రతిపక్షానికి మరో న్యాయం అన్నట్లుగా వ్యవహరిస్తే ప్రజాస్వామ్య వ్యవస్థపై, ప్రజలకు నమ్మకం దెబ్బతింటుందని ఆయన పేర్కొన్నారు. అసెంబ్లీ ప్రజా సమస్యలపై చర్చించాల్సిన పవిత్రమైన వేదిక అని, అక్కడికి వెళ్లే



ప్రజాప్రతినిధులను అడ్డుకోవడం దురదృష్టకరమన్నారు. రాజకీయ విభేదాలను రాజకీయంగానే ఎదుర్కోవాలని, పోలీసు కేసులు, అరెస్టులతో ప్రతిపక్ష స్వరాన్ని అణచివేయాలని చూడటం మంచిది కాదని సంతోష్ యాదవ్ సూచించారు. ప్రభుత్వం తన వైఖరిని మార్చుకుని ప్రజాస్వామ్య విలువలను గౌరవించాలని డిమాండ్ చేశారు. హరీశ్‌రావు అరెస్టును తాము తీవ్రంగా ఖండిస్తున్నామని, ప్రజల తరపున ప్రశ్నించే ప్రతిపక్ష నాయకులకు ప్రజాస్వామ్య బద్ధంగా తమ వాణిని వినిపించే అవకాశం కల్పించాలని సంతోష్ యాదవ్ అన్నారు. ప్రజల సమస్యలను సభలో ప్రస్తావించకుండా అడ్డుకోవడం ద్వారా సమస్యలు పరిష్కారం కావని, ప్రజల విశ్వాసాన్ని గెలుచుకోవాలంటే ప్రభుత్వం విమర్శలను కూడా స్వీకరించాల్సిందేనని ఆయన పేర్కొన్నారు.

# పుసుకుపల్లి ఇసుక క్వారీ.. ఎవరి పర్యవేక్షణలో?



(మొదటి పేజీ తరువాయి)

క్వారీ నుంచి ఇసుకను తరలించే వాహనాలకు సంబంధించి నిర్ణీత రుసుములకు అదనంగా మరికొన్ని మొత్తాలు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే ఈ ఆరోపణల్లో వాస్తవమెంత? నిజంగా అదనపు వసూళ్లు జరుగుతున్నాయా? జరిగితే వాటికి సంబంధించిన అధికారిక నిబంధనలు ఏమిటి? అనే విషయాలపై సంబంధిత అధికారులు స్పష్టత ఇవ్వాల్సి ఉంది. ఇసుక కొనుగోలు చేసే వాహనదారులపై అదనపు ఆర్థిక భారం పడకుండా, ప్రభుత్వం నిర్ణయించిన రుసుముల మేరకే వసూళ్లు జరుగుతున్నాయా లేదా అన్నది అధికారులు పరిశీలించాల్సిన అవసరం ఉంది.

**పర్మిట్లు.. వాహనాల వివరాలు బయటకు వస్తే..**

పుసుకుపల్లి ఇసుక క్వారీ నుంచి ప్రతిరోజూ ఎన్ని వాహనాలు ఇసుకను తరలిస్తున్నాయి? ఒక్కో వాహనానికి ఎంత పరిమాణంలో ఇసుకకు అనుమతి ఉంది? వాహనాలకు జారీ చేసిన రవాణా అనుమతులు, పర్మిట్ల వివరాలు ఏమిటి? అనుమతించిన పరిమాణానికి మించి ఇసుక తరలిపోతుందా? అనే అంశాలపై సమగ్ర పరిశీలన జరగాల్సిన అవసరం ఉంది. అధికారులు క్వారీకి సంబంధించిన రికార్డులను, అనుమతులను, రవాణా వివరాలను పరిశీలిస్తే వాస్తవ పరిస్థితి స్పష్టమయ్యే అవకాశం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు.

**తవ్వకాలపై కూడా నిఘా అవసరం..**

ఇసుక తవ్వకాలకు ప్రభుత్వం నిర్దేశించిన పరిమితులు, నిబంధనలు

**సమగ్ర విచారణకు డిమాండ్..!!**

పుసుకుపల్లి ఇసుక క్వారీకి సంబంధించిన అనుమతులు, తవ్వకాల పరిమాణం, రవాణా పర్మిట్లు, వాహనాల రాకపోకలు, వసూళ్ల వివరాలను సంబంధిత అధికారులు సమగ్రంగా పరిశీలించాలని స్థానికులు కోరుతున్నారు. అవసరమైతే క్వారీలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, నిబంధనలకు విరుద్ధంగా ఏమైనా జరుగుతున్నట్లు తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఇసుక క్వారీ నిర్వహణలో పారదర్శకత, ప్రభుత్వ నిబంధనల అమలు, ప్రజలకు స్పష్టమైన సమాచారం అందించడం ద్వారా మాత్రమే అనుమానాలకు తెరపడే అవకాశం ఉంది. పుసుకుపల్లి ఇసుక క్వారీపై వస్తున్న ఆరోపణలపై అధికారులు ఏం చెబుతారు..?

ఉంటాయి. ఆ నిబంధనలకు అనుగుణంగానే ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయా? క్వారీకి కేటాయించిన ప్రాంతంలోనే తవ్వకాలు కొనసాగుతున్నాయా? పర్యావరణ, భద్రతా నిబంధనలు పాటిస్తున్నారా? అనే అంశాలను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాల్సి ఉంది. తవ్వకాల పరిమాణం, తరలించిన ఇసుక పరిమాణం, ప్రభుత్వానికి సమకూరుతున్న ఆదాయం వంటి వివరాలపై పారదర్శకత ఉంటే అనుమానాలకు తావుండదని పలువురు అభిప్రాయపడుతున్నారు.

**అధికారుల తనిఖీలు ఎంతవరకు..?**

క్వారీలో ఇసుక తవ్వకం నుంచి వాహనాల లోడింగ్, రవాణా వరకు సంబంధిత శాఖల పర్యవేక్షణ కీలకం. అయితే క్షేత్రస్థాయిలో అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తున్నారా? నిబంధనలు ఉల్లంఘించిన సందర్భాల్లో ఎలాంటి చర్యలు తీసుకున్నారు? అనే విషయాలు ఇప్పుడు చర్చకు వస్తున్నాయి. క్వారీ నిర్వహణకు సంబంధించిన అధికారులు, కాంట్రాక్టు సంస్థ ప్రతినిధులు, వాహనదారులతో మాట్లాడి వాస్తవ పరిస్థితులను తెలుసుకోవాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు.

**వాస్తవాలు వెలుగులోకి రావాలంటే సమగ్ర తనిఖీలు ఎప్పుడు..?**

**నిఘా వ్యవస్థ నిద్రిస్తే 'క్రైమ్ మిర్రర్' కాపు కాస్తుంది..**

# ఎన్నికల హామీల అమలుపై ప్రజావాణిలో గళమెత్తిన విజితారెడ్డి

- కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి..
- అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ ప్రయోజనాలు అందించాలి
- మాజీ జెడ్పిటిసి విజితా రెడ్డి



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (వెల్దండ):** ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మాజీ జెడ్పీటీసీ విజితారెడ్డి ప్రజావాణి కార్యక్రమంలో ప్రభుత్వానికి ఫిర్యాదు చేశారు. టీఆర్ఎస్ ఆధ్వర్యంలో చేపడుతున్న నిరసన కార్యక్రమాల్లో భాగంగా సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో విజితారెడ్డి పాల్గొని ప్రజల సమస్యలు, ఎన్నికల హామీల అమలుపై అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఎన్నికల సమయంలో అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో హామీలను అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రకటించిందని, అయితే వెయ్యి రోజులు పూర్తవుతున్నా అనేక హామీలు పూర్తిస్థాయిలో అమలు కాలేదని విజితారెడ్డి ఆరోపించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రభుత్వం కాలయాపన చేయడం సరికాదని, అర్హులైన ప్రతి కుటుంబానికి ఎన్నికల హామీల ప్రకారం ప్రయోజనాలు అందించాలని డిమాండ్ చేశారు..మహాలక్ష్మి పథకం కింద మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సహాయం, తులం బంగారం, స్కూటీ వంటి హామీలను అమలు చేయడంతో పాటు మహిళలకు రక్షణ కల్పించాలని కోరారు. రైతులకు ప్రతి పంటకు రైతు భరోసా, పంటలకు బోనస్, కొరత లేకుండా ఎరువుల సరఫరా, 24 గంటల ఉచిత విద్యుత్ అందించాలని విజ్ఞప్తి చేశారు. రైతు కూలీలకు సంవత్సరానికి రూ.12 వేల ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు..ఇల్లు లేని అర్హులందరికీ ఇంటి స్థలంతో పాటు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని, నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి, ఉద్యోగ అవకాశాలు కల్పించి జాబ్ క్యాలెండర్‌ను అమలు చేయాలని కోరారు. విద్యార్థులకు విద్యా భరోసా కల్పించి, పెండింగ్‌లో ఉన్న ఫీజు బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, బీడీ కార్మికులకు పెంచిన రూ.4 వేల పింఛన్ అందించాలని, ఆటో కార్మికులకు సంవత్సరానికి రూ.12 వేల ఆర్థిక సహాయం అందించాలని కోరారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు, విద్యార్థులు, యువత, రైతుల కోసం ప్రకటించిన డిక్లరేషన్లలోని హామీలన్నింటినీ అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ సక్రమంగా లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే పారిశుధ్య చర్యలు చేపట్టాలని అధికారులను కోరారు. ప్రభుత్వ హామీల అమలుపై ప్రశ్నించే ప్రజలపై అక్రమ కేసులు నమోదు చేయడం ఆపాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసి తీరాలని, హామీల అమలులో ఇకనైనా ప్రభుత్వం నిర్లక్ష్యం వీడి అర్హులైన ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించాలని విజితారెడ్డి డిమాండ్ చేశారు. ప్రజల సమస్యల పరిష్కారం, హామీల అమలు కోసం టీఆర్ఎస్ తరఫున నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అరుణ ప్రభాకర్, వెల్దండ మాజీ ఉపసర్పంచ్ జంగిలి నిరంజన్, మాజీ ఎంపీటీసీ లు జ్యోతి నిరంజన్, లింగం, వెల్దండ మండల బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు కానుగుల జోగయ్య, మాజీ సర్పంచ్ శేఖర్, గండికోట రాజు, అంజి మాస్టర్, గ్రామ వార్డు సభ్యులు శేఖర్, జంగిలి ఆనంద్, పోలే అశోక్, జంగిలి ప్రవీణ్, గోక మల్ల రాజు, కుప్పగండ్ల బాలకృష్ణయ్య, జంగిలి రవి, పిల్లి శీను, తదితరులు పాల్గొన్నారు.

# చదువుతో పాటు క్రమశిక్షణకు ప్రాధాన్యం..!!

- సూరారం ఎస్టీ కాలనీ ఎంపీపీఎస్‌లో విద్యార్థులకు యూనిఫాం, బెల్టుల పంపిణీ
- విద్యార్థుల ముఖాల్లో చిరునవ్వులు
- పేద విద్యార్థులకు అండగా నిలవడమే లక్ష్యం : హరీష్



**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం సూరారం గ్రామంలోని ఎస్టీ కాలనీ ఎంపీపీఎస్ పాఠశాలలో విద్యార్థులకు యూనిఫాం, బెల్టుల పంపిణీ కార్యక్రమం ఉత్సాహంగా నిర్వహించారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు అవసరమైన యూనిఫాం, బెల్టులను అందజేయడంతో విద్యార్థుల్లో ఆనందం వ్యక్తమైంది. ఈ కార్యక్రమంలో నూనెటి కవిత, మేడుదుల హరీష్ పాల్గొని విద్యార్థులకు యూనిఫాం, బెల్టులను అందజేశారు. విద్యార్థులు చక్కటి యూనిఫాం ధరించి పాఠశాలకు హాజరవుతూ క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు, పాఠశాల పట్ల ఆసక్తిని పెంచేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని కార్యక్రమంలో పాల్గొన్న వారు పేర్కొన్నారు. ముఖ్యంగా గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లోని విద్యార్థులకు అవసరమైన విద్యా సామగ్రి అందించడం ద్వారా వారి చదువుకు మరింత ప్రోత్సాహం లభిస్తుందని తెలిపారు.

**విద్యార్థుల అభివృద్ధికి సహకారం అవసరం : హరీష్**

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అవసరమైన మౌలిక వసతులు, పాఠశాల సామగ్రి అందుబాటులో ఉండటం ఎంతో ముఖ్యమని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని సమాజంలోని వివిధ వర్గాలు పాఠశాలలకు తమవంతు సహకారం అందించాలని కోరారు. యూనిఫాం, బెల్టులు అందుకోవడంతో విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. కొత్త యూనిఫాంలో పాఠశాలకు రావడం తమకు మరింత ఉత్సాహాన్ని ఇస్తుందని విద్యార్థులు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని కార్యక్రమంలో పాల్గొన్న వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# అధికారుల అలసత్వంతో రెచ్చిపోతున్న బోరు మాఫియా...

నిబంధనలు తుంగలోకి...



**క్రైమ్ మిర్రర్ మాదాపూర్ :** నగరంలో భూగర్భ జలాలను యథేచ్ఛగా దోచేస్తున్న బోరు మాఫియా రెచ్చిపోతుంటే, అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా మాదాపూర్ లోని గుట్టల బేగంపేట్ ఇరుకు కాలనీ రోడ్లలో భారీ డ్రిల్లింగ్ వాహనాలతో బోర్లు వేస్తున్నా పట్టించుకునే నాథుడే లేడని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఢఫోటోలో కనిపిస్తున్నట్లుగా ఇరుకైన రెసిడెన్షియల్ ఏరియాలో రెండు భారీ వాహనాలతో బోరు వేస్తున్నారు. దీంతో ఆ ఇంటి గోడలు ఇప్పటికే బీటలు వారి, పగుళ్లు వచ్చాయి. పైపులు, మట్టి, శిథిలాలతో రోడ్డు మొత్తం అధ్వాన్నంగా మారింది. చిన్న పిల్లలు, వృద్ధులు తిరిగే కాలనీలో ఇంత ప్రమాదకరంగా బోరు వేయడం పట్ల స్థానికులు భయాందోళన చెందుతున్నారు.

**అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందన శూన్యం**

ఈ విషయంపై వాటర్ వర్క్స్, రెవెన్యూ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా వారు కనీసం స్పందించడం లేదని కాలనీవాసులు వాపోతున్నారు. హైదరాబాద్ లో 200 మీటర్ల లోతు వరకు బోర్లు వేయకూడదనే నిబంధన ఉన్నా, 500-600 అడుగులకు పైగా వేస్తున్నా అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తున్నారు. పర్మిషన్ లేకుండా బోర్లు వేస్తే చర్యలు తీసుకుంటామని చెప్పే అధికారులు, ఫీల్డ్ లో మాత్రం కనిపించడం లేదు. దీంతో బోరు నిర్వాహకులు అధికారుల అండదండలతోనే ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, నిబంధనలు ఉల్లంఘించి బోర్లు వేస్తున్న వారిపై, వారికి సహకరిస్తున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# తెల్లవారుజామున నాలుగు గంటలకు అరెస్టు ను ఖండిస్తున్నాం...

గుండె గణేష్ ముదిరాజ్....

**క్రైమ్ మిర్రర్ మియాపూర్:** తెల్లవారుజామున 4 గంటలకు ఒక పౌరుడిని అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని జిల్లా కౌన్సిల్ సభ్యులు గుండె గణేష్ ముదిరాజ్ అన్నారు.ప్రజాస్వామ్యంలో పౌరుల హక్కులు, స్వేచ్ఛను కాపాడాల్సిన ప్రభుత్వమే అధికారాన్ని అడ్డుపెట్టుకుని ప్రజలను భయపెట్టడం సరికాదని, ఇది ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని ఆయన పేర్కొన్నారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను అధికారులు వెంటనే వెల్లడించాలని, అన్యాయం ఎక్కడ జరిగినా ప్రశ్నిస్తామని, ప్రజల హక్కుల కోసం అండగా ఉంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నాగేశ్వర్ గౌడ్, మియాపూర్ డివిజన్ అధ్యక్షులు ఏ. లక్ష్మణ్, మక్తా డివిజన్ అధ్యక్షులు జె. శ్రీను, జిల్లా నాయకులు జి. విజేందర్, ప్రభాకర్, పి. నాగులు, పాపయ్య, కె. ప్రసాద్, బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యేల పట్ల పోలీసుల అమానుష వైఖరికి నిరసిస్తూ రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :**అసెంబ్లీ వద్ద నిరసన తెలుపుతున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పట్ల పోలీసులు అమానుషంగా ప్రవర్తించడాన్ని తీవ్రంగా ఖండిస్తూ జిల్లేలగూడ లో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసిన బిఆర్ఎస్ నేతలు. నల్ల టీషర్టులతో శాసనసభకు వస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను అడ్డుకుని అరెస్ట్ చేయడం, మహిళా ప్రజాప్రతినిధి అని కూడా చూడకుండా పోలీసులు వ్యవహరించిన తీరు ప్రజాస్వామ్యానికి విరుద్ధమని, ?ఈ అమానుష ఘటనకు నిరసనగా బడంగ్పేట్ సర్కిల్, మీర్పేట్ 58, 59, 60 డివిజన్ల బీఆర్ఎస్ ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేయడం చేస్తూ, ప్రజాస్వామ్యయుతంగా నిరసన తెలిపే హక్కును కాలరాస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతామని బిఆర్ఎస్ నేతలు హెచ్చరించారు.

## వెయ్యి రోజులైనా ఎన్నికల వాగ్దానాల అమలు ఏది?

**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** బీఆర్ఎస్ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు సోమవారం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల వాగ్దానాలు అమలు చేయకపోవడం పట్ల బీఆర్ఎస్ శ్రేణులు నూతనకల్ మండల కేంద్రంలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు మున్నా మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో 6 గ్యారెంటీలు 13 డిక్లరేషన్ 420 హామీలు వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పి 1000 రోజులైనా చేయకపోవటం విచారకరమని అన్నారు. ఎన్నికల వాగ్దానాలను అమలు చేయాలని కోరుతూ ఎంపీడీవో ఆఫీస్ జరిగే గ్రీవెన్స్ సెల్ లో విజ్ఞాపన పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిలుగౌడ్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ కనకటి వెంకన్న సర్పంచులు గార్దుల లింగరాజు మహేశ్వర మల్లికార్జున్ జటంగి సరిత కృష్ణ సురికంటి లావణ్య మధుసూదన్ రెడ్డి మాజీ సర్పంచ్ కొచ్చర్ల బాబు కప్పల రామ్మూర్తి గ్రామ శాఖ అధ్యక్షులు మొగుళ్ళ వెంకన్న బొడ్డు వెంకన్న పులుసు లింగమల్లయ్య లావుడ్యా కోట్య పెద్దింటి మధు ప్రచార కార్యదర్శి రేసు వెంకటేశ్వర్లు, బత్తుల విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు






# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

**గ్రామపంచాయతీ, వివో భవన నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలి**

**జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్**



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (నాగర్ కర్నూల్):** ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి అర్హులైన లబ్ధిదారులకు సొంతింటి కలను సాకారం చేసేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని, నిర్మాణ పనుల్లో ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, గ్రామంలో నిర్మాణంలో ఉన్న గ్రామపంచాయతీ భవనం, విలేజ్ ఆర్గనైజేషన్ భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ సూచించారు. సోమవారం నాగర్‌కర్నూల్ మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో పర్యటించిన జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్, గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లు, గ్రామపంచాయతీ భవనం, వివో భవన నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆయా పనుల పురోగతిని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. వెంకటాపురం గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. గ్రామంలో మొత్తం 12 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా, 8 ఇళ్లు వివిధ నిర్మాణ దశల్లో ఉన్నాయని, మరో 2 ఇళ్ల నిర్మాణ పనులు ఇంకా ప్రారంభం కాలేదని, ఆయా లబ్ధిదారులకు ఇప్పటికే నోటీసులు జారీ చేసినట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా నిర్మాణ పనులు ప్రారంభించని లబ్ధిదారులను కలెక్టర్ పిలిపించి మాట్లాడారు. ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రయోజనాన్ని సద్వినియోగం చేసుకుని వెంటనే నిర్మాణ పనులు ప్రారంభించాలని సూచించారు. నిర్మాణ పనులు ప్రారంభించకపోతే మంజూరు రద్దు చేసే అవకాశం ఉంటుందని, కలెక్టర్ స్పష్టం చేశారు.దీనికి స్పందించిన లబ్ధిదారులు రానున్న రెండు, మూడు రోజుల్లో ఇళ్ల నిర్మాణ పనులను ప్రారంభిస్తామని కలెక్టర్‌కు తెలిపారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకం ద్వారా అందుతున్న ఆర్థిక సహాయం సకాలంలో అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. నిర్మాణంలో ఉన్న ప్రతి ఇంటి పురోగతిని క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షించాలని, లబ్ధిదారులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటిని వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడరాదని, నిర్దేశిత ప్రమాణాల మేరకు పనులు జరిగేలా సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ స్పష్టం చేశారు. అనంతరం గ్రామంలో నిర్మాణంలో ఉన్న గ్రామపంచాయతీ భవనం, విలేజ్ ఆర్గనైజేషన్ (ఖూ) భవన నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఆయా భవనాల నిర్మాణ పనుల పురోగతిని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామపంచాయతీ భవనం, వివో భవన నిర్మాణ పనులను వేగవంతం చేసి, త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనుల్లో ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, పనుల నాణ్యతపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేపట్టాలని, వివో భవనం మహిళా స్వయం సహాయక సంఘాల కార్యకలాపాలకు, సమావేశాలు మరియు ఇతర కార్యక్రమాలకు అనువుగా ఉండేలా నిర్మాణ పనులను నాణ్యతతో పూర్తి చేయాలని తెలిపారు. ప్రభుత్వ నిధులతో చేపడుతున్న నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాల విషయంలో రాజీపడకుండా, నిర్దేశిత అంచనాలు, మార్గదర్శకాల ప్రకారం పనులు చేపట్టాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ వెంట నాగర్ కర్నూల్ తహసీల్దార్ తబితా రాణి, నాగర్ కర్నూల్ ఎంపీడీవో చెన్నమ్మ, గ్రామ సర్పంచ్ నరసింహ రెడ్డి, వివిధ శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.

# ఒకవైపు కూల్చివేతలు...

# మరోవైపు యథేచ్ఛగా సాగుతున్న అక్రమ నిర్మాణాలు

**నోటీసులు అందజేస్తున్నాము కూల్చి వేస్తున్నాము అంటూ మరోవైపు కిందిస్థాయి అధికారులు సెటిల్మెంట్లు చేస్తున్నారన్న ఆరోపణలు**

**క్రైమ్ మిర్రర్ సైబరాబాద్ :** అనధికార నిర్మాణాలపై సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) కొరడా ఝుళిపిస్తోంది. నేడు మూడు జోన్లలో 16 అక్రమ నిర్మాణాలను కూల్చివేసి, 15 కొత్త వాటిని గుర్తించినట్లు అధికారులు చెబుతున్నారు. అయితే క్షేత్రస్థాయిలో పరిస్థితి మాత్రం భిన్నంగా ఉందనే విమర్శలు వినిపిస్తున్నాయి. శేరిలింగంపల్లి, కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్ జోన్లలో సీఎంసీ బృందాలు కూల్చివేతలు చేస్తున్న చోటుకు కొద్ది దూరంలోనే, మరికొన్ని అక్రమ నిర్మాణాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. ఒకవైపు అధికారులు కూల్చివేతలు చేస్తుంటే, మరోవైపు అదే ప్రాంతంలో ఎలాంటి అనుమతులు లేకుండా అంతస్తులపై అంతస్తులు లేస్తున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. కూల్చివేతల డ్రైవ్ కేవలం కంటితుడుపు చర్యగానే మిగిలిపోతోందని, లోతుగా ఉన్న అక్రమార్కులపై చర్యలు లేవని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కేవలం చిన్న నిర్మాణాలను కూల్చి, పెద్ద బిల్డర్ల అక్రమ నిర్మాణాలను వదిలేస్తున్నారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. అక్రమ నిర్మాణాలను గుర్తించడం నుంచి కూల్చివేత వరకు పారదర్శకంగా వ్యవహరించాలని ప్రజలు కోరుతున్నారు.






## మియాపూర్ మక్తా మహబూబ్ పేట్ లో అక్రమ నిర్మాణాలపై చర్యలు శూన్యం...

**సీఎంసీ అధికారులపై ఆరోపణలు....**

**క్రైమ్ మిర్రర్ మియాపూర్:** మియాపూర్ మక్తా మహబూబ్ పేట్ సర్వే నెంబర్ 44లో అనుమతులు లేకుండా జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని సీఎంసీ కమిషనర్ కు ప్రజావాణిలో 20 ఫిర్యాదులు చేసినట్లు బీ ఆర్ ఎస్ సీనియర్ నాయకులు తౌట్ రెడ్డి సంతోష్ రెడ్డి తెలిపారు.దఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా సర్కిల్-48 డిప్యూటీ కమిషనర్ జి. శ్రీనివాస్ స్పందించడం లేదని, విజిటింగ్ అవర్స్ లో కూడా ప్రజలను కలవడం లేదని ఆయన ఆరోపించారు. అధికార పార్టీ నాయకుల మాటలు విని, బిల్డర్ల వద్ద మామూళ్లు తీసుకుని ఫిర్యాదులను బుట్టదాఖలు చేస్తున్నారని విమర్శించారు. సీఎంసీ అధికారులు సీజ్ చేసిన భవనాల నుంచి సీజింగ్ బోర్డులు తొలగించి, భయం లేకుండా నిర్మాణాలు పూర్తి చేసి గృహప్రవేశాలు కూడా చేస్తున్నారని, దీనికి డిప్యూటీ కమిషనర్ సహకరిస్తున్నారని ఆరోపించారు. అక్రమ నిర్మాణాలపై ఇప్పటికే నోటీసులు ఉన్నా పనులు ఆపడం లేదని, సీజింగ్ బోర్డులు తొలగించిన బిల్డర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, అవినీతి అధికారులపై ఏసీబీ, విజిలెన్స్ అధికారులు సోదాలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విషయంలో సైబరాబాద్ కమిషనర్, శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ జోక్యం చేసుకోవాలని కోరారు.

## స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ సభ్యత్వం రద్దు చేయాలి.

**కెసిఆర్ స్పందించి బహిరంగ క్షమాపణ చెప్పాలి:**

**కాంగ్రెస్ నేత జక్కలి ఐలయ్యాయాదవ్**



**క్రైమ్ మిర్రర్,సంస్థాన్ నారాయణపురం:-** తెలంగాణ స్పీకర్ పై బిఆర్ఎస్ ఎమ్మెల్సీ తాత మధు చేసిన అనుచిత వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జక్కలి ఐలయ్య యాదవ్ ఖండించారు. ఫామ్ హౌస్ లో కెసిఆర్ మీటింగ్ పెట్టి అసెంబ్లీ సమావేశాల సందర్భంగా అల్లర్లు సృష్టించాలని కుట్ర చేశారని ఆరోపించారు. అందులో భాగంగానే అసెంబ్లీ ముందు బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు గుండా గిరి చేస్తూ పోలీసులపై దాడి చేశారని . దళిత స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ స్పీకర్ కన్నతల్లిని అవమానమించడన్ని ఎవరు సహించరన్నారు. దళితులు ఉన్నత పదవులు ఉంటే బిఆర్ఎస్ పార్టీ ఓర్చుకోలేకపోతుందని విమర్శించారు. స్పీకర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలపై కేసీఆర్ స్పందించి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# దళిత స్పీకర్‌ను అవమానిస్తే సహించేది లేదు

**బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ వ్యాఖ్యలపై మండల కాంగ్రెస్ అధ్యక్షులు బొల్లారం వెంకట్ రెడ్డి తీవ్ర ఆగ్రహం**



**క్రైమ్ మిర్రర్ శంకర్‌పల్లి పల్లి:** రాజ్యాంగబద్ధమైన అత్యున్నత పదవుల్లో ఒకటైన శాసనసభ స్పీకర్ పదవిలో ఉన్న దళిత నాయకుడిపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని శంకర్‌పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొల్లారం వెంకట్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. స్పీకర్ పదవికి ఉన్న గౌరవం, హోదాను ఏమాత్రం పట్టించుకోకుండా అసభ్యకరమైన, అవమానకరమైన రీతిలో వ్యాఖ్యలు చేయడం ప్రజాస్వామ్య విలువలను, రాజ్యాంగ స్ఫూర్తిని అవమానించడమేనని ఆయన అన్నారు. ఈ సందర్భంగా బొల్లారం వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో భిన్నాభిప్రాయాలు ఉండటం సహజమేనని, అయితే రాజ్యాంగబద్ధ పదవుల్లో ఉన్న వ్యక్తుల పట్ల కనీస గౌరవం పాటించాల్సిన బాధ్యత ప్రతి ప్రజాప్రతినిధిపైనా ఉంటుందని అన్నారు. రాజకీయ విమర్శలకు హద్దులు ఉండాలని, వ్యక్తిగత దూషణలు, కులాన్ని ప్రస్తావిస్తూ అవమానకర వ్యాఖ్యలు చేయడం ఏ మాత్రం సమర్థనీయం కాదని స్పష్టం చేశారు. దళిత సమాజానికి చెందిన వ్యక్తి రాజ్యాంగబద్ధమైన స్పీకర్ పదవిలో కొనసాగుతుండటాన్ని జీర్ణించుకోలేకనే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారా? అని ఆయన ప్రశ్నించారు. ఒక వ్యక్తిని అవమానించడం మాత్రమే కాకుండా, ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న దళిత సమాజం ఆత్మగౌరవాన్ని కించపరిచేలా వ్యాఖ్యలు చేయడం అత్యంత బాధాకరమని అన్నారు. బీఆర్ఎస్ నాయకులు అధికారంలో ఉన్న సమయంలో ప్రజాస్వామ్యం, రాజ్యాంగం, సామాజిక న్యాయం గురించి మాట్లాడారని, ఇప్పుడు అదే రాజ్యాంగం కల్పించిన పదవిలో ఉన్న స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం వారి ద్వంద్వ వైఖరికి నిదర్శనమని బొల్లారం వెంకట్ రెడ్డి విమర్శించారు. పదవులు మారవచ్చు, ప్రభుత్వాలు మారవచ్చు కానీ రాజ్యాంగ సంస్థల గౌరవాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. తాతా మధుసూదన్ చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకుని, స్పీకర్‌కు, దళిత సమాజానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని బొల్లారం వెంకట్ రెడ్డి డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి వ్యాఖ్యలు పునరావృతం కాకుండా బీఆర్ఎస్ అధిష్టానం కూడా తన నాయకులకు సూచనలు చేయాలని కోరారు. దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదని ఆయన స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో పదవుల గౌరవాన్ని కాపాడుతూ, సామాజిక సమానత్వం కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని అన్నారు. ఇకనైనా బీఆర్ఎస్ నాయకులు తమ వైఖరిని మార్చుకుని, రాజ్యాంగబద్ధ పదవులను గౌరవించాలని బొల్లారం వెంకట్ రెడ్డి సూచించారు. లేనిపక్షంలో ప్రజలే తగిన సమాధానం చెబుతారని, రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ నాయకుల అహంకారానికి ప్రజలు తమ తీర్పుతో గుణపాఠం చెబుతారని ఆయన హెచ్చరించారు.

# భూ రీ-సర్వే ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి

**10 రోజుల్లో రీ-సర్వే ప్రక్రియ పూర్తి చేయాలి**

**ఎస్ ఐ ఆర్ ప్రక్రియను సజావుగా పూర్తి చేయాలి**

**జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్**



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (నాగర్ కర్నూల్):** భూముల రీ-సర్వే ప్రక్రియను ఎలాంటి లోపాలకు తావులేకుండా పకడ్బందీగా నిర్వహించి, నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ అధికారులను ఆదేశించారు. నాగర్‌కర్నూల్ మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలో కొనసాగుతున్న భూముల రీ-సర్వే ప్రక్రియను సోమవారం జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ ఆకస్మికంగా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రామంలో జరుగుతున్న సర్వే పనుల పురోగతిని పరిశీలించిన కలెక్టర్, సర్వే బృందం, సంబంధిత అధికారులతో మాట్లాడి ఇప్పటివరకు చేపట్టిన సర్వే వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... భూముల రీ-సర్వే ప్రక్రియను అత్యంత ఖచ్చితత్వంతో, పారదర్శకంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. సర్వే సమయంలో భూముల విస్తీర్ణం, సర్వే నంబర్లు, గ్రామ సరిహద్దులు, గ్రామకంఠం తదితర వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత రికార్డులతో సరిపోల్చాలని సూచించారు. వెంకటాపూర్ గ్రామంలో మొత్తం 95 సర్వే నంబర్ల పరిధిలో 661 ఎకరాల 4 గుంటల భూమి ఉన్నట్లు అధికారులు జిల్లా కలెక్టర్‌కు వివరించారు. అదేవిధంగా సర్వే చేసిన గ్రామ సరిహద్దుల మొత్తం విస్తీర్ణం 670 ఎకరాల 15 గుంటలు, గ్రామకంఠం విస్తీర్ణం 14 ఎకరాల 14 గుంటలు, పాత గ్రామకంఠం విస్తీర్ణం 4 ఎకరాల 24 గుంటలు ఉన్నట్లు తెలిపారు.ప్రస్తుతం గ్రామంలో రోడ్ల సర్వే కొనసాగుతోందని అధికారులు కలెక్టర్‌కు వివరించారు. రోడ్ల సర్వే పూర్తయిన అనంతరం ప్రభుత్వ భూముల సర్వే, ఆ తర్వాత పట్టా భూముల సర్వే చేపట్టనున్నట్లు తెలిపారు. భూ రీ-సర్వే పనుల పురోగతిని పరిశీలించిన కలెక్టర్, పనుల్లో ఎలాంటి జాప్యం జరగకుండా మొత్తం రీ-సర్వే ప్రక్రియను 10 రోజుల్లో పూర్తి చేసేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సర్వే ప్రక్రియలో ప్రతి వివరాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని, క్షేత్రస్థాయిలో గుర్తించిన వివరాలను సంబంధిత రికార్డులతో సమన్వయం చేసుకుంటూ నమోదు చేయాలని సూచించారు. సర్వే బృందాలు సమన్వయంతో పనిచేస్తూ నిర్ణీత లక్ష్యాన్ని సాధించాలని కలెక్టర్ ఆదేశించారు. భూ రీ-సర్వే ద్వారా భూముల హద్దులు, విస్తీర్ణం, రికార్డులను మరింత స్పష్టంగా నిర్ధారించేందుకు అవకాశం ఉన్నందున, ఈ ప్రక్రియలో ఖచ్చితత్వం, పారదర్శకత, నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ స్పష్టం చేశారు. అదేవిధంగా గ్రామంలో బూత్ స్థాయి అధికారుల ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను కలెక్టర్ పరిశీలించి ఓటర్ల జాబితా ప్రకారం నోటీసుల జారీ, నోటీసులు అందుకున్న ఓటర్లు సమర్పిస్తున్న ధ్రువపత్రాల ఆధారంగా ఆన్లైన్ నిర్వహణ తదితర అంశాలపై కలెక్టర్ ఆరా తీశారు. ఓటర్ల జాబితా ప్రక్రియను సజావుగా నిర్వహించేలా బూతు స్థాయి అధికారులు, గ్రామస్థాయిలోని బూత్ స్థాయి పార్టీల ఏజెంట్లతో సమన్వయం చేసుకొని ఓటర్ల జాబితా రూపకల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట తహసీల్దార్ తబితా రాణి, ఏడీ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ గిరిధర్, డిప్యూటీ సర్వేయర్, లైసెన్స్డ్ సర్వేయర్ తదితరులు ఉన్నారు.

## సామాజిక సేవలో సత్తా చాటిన యువ శౌర్య సేన.. గోల్డెన్ నంది పురస్కారం



**క్రైమ్ మిర్రర్ , శంకర్‌పల్లి:** సామాజిక సేవలో విశిష్ట సేవలు అందిస్తూ ప్రజలకు అండగా నిలుస్తున్న యువ శౌర్య సేనకు ప్రతిష్టాత్మకమైన గ్లోబల్ సోషల్ సర్వీస్ గోల్డెన్ నంది పురస్కారం లభించింది. యువ శౌర్య సేన వ్యవస్థాపక అధ్యక్షుడు రవీందర్ లంటు ఈ పురస్కారాన్ని అందుకున్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ సరస్వత పరిషత్ ఆడిటోరియంలో అమేచూర్ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అవార్డ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవార్డుల కార్యక్రమంలో అమర్ సింగ్, కేశవ్ గౌడ్ చేతుల మీదుగా రవీందర్ లంటుకు గోల్డెన్ నంది పురస్కారాన్ని ప్రదానం చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు అమర్ సింగ్ మాట్లాడుతూ.. దార్శనిక నాయకత్వం, అచంచలమైన అంకితభావం, విశేషమైన కృషితో సామాజిక సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్న రవీందర్ లంటు సేవలను గుర్తించి ఈ ప్రతిష్టాత్మక పురస్కారానికి ఎంపిక చేసినట్లు తెలిపారు. యువ శౌర్య సేన ఆధ్వర్యంలో రక్తదాన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు, ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తూ, ప్రజలకు అవసరమైన సమయంలో సహాయ సహకారాలు అందిస్తున్నారని పేర్కొన్నారు. సేవా కార్యక్రమాలకు గుర్తింపుగా గోల్డెన్ నంది పురస్కారం లభించడం పట్ల యువ శౌర్య సేన సభ్యులు, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తూ వ్యవస్థాపక అధ్యక్షుడు రవీందర్ లంటుకు అభినందనలు తెలిపారు.

## పోలీస్ గ్రీవెన్స్ లో ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పి పవార్

**భాధితులకు న్యాయం చేయాలని అధికారులకు ఆదేశం**



**నల్లగొండ నిఘా ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** జిల్లా ఎస్పీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన, పోలీస్ గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, జిల్లాలో వివిద పోలీస్ స్టేషన్ పరిధిలో నుంచి వచ్చిన దాదాపు 38 మంది బాధితుల సమస్యలను, ఫిర్యాదులను సవివరంగా విని, సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బాధితులు భూ వివాదాలు, కుటుంబ సమస్యలు, ఆర్థిక లావాదేవీలు, మోసాలు, ఆస్తి సంబంధిత వివాదాలు తదితర అంశాలపై తమ ఫిర్యాదులను ఎస్పీ దృష్టికి తీసుకువచ్చారు. ప్రతి ఫిర్యాదును పరిశీలించిన ఎస్పీ, సంబంధిత పోలీస్ అధికారులు, సిబ్బందితో మాట్లాడి బాధితుల ఫిర్యాదుల విషయంలో ఎలాంటి జాప్యం చేయకుండా, వాస్తవాలను పూర్తిస్థాయిలో విచారించి అవసరమైన చోట కేసులు నమోదు చేయడం, దర్యాప్తు చేపట్టడం, చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు, ఫిర్యాదుదారులకు సమస్య పరిష్కారంపై స్పష్టమైన సమాచారం అందించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రజలు తమ సమస్యలను పోలీస్ శాఖ దృష్టికి తీసుకువచ్చినప్పుడు వాటిని బాధ్యతాయుతంగా స్వీకరించి, బాధితులకు అండగా నిలవాలని జిల్లా ఎస్పీ అధికారులకు సూచించారు.

# కరెంట్ కోతలపై రైతుల కదనభేరి

**ఊర్కొండలో జాతీయ రహదారిపై బీజేపీ ఆధ్వర్యంలో రాస్తారోకో..**

**సమస్యలు పరిష్కరించకపోతే ఎస్ఈ కార్యాలయం ముట్టడి చేస్తాం**

**బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్ధన్‌రెడ్డి**



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (ఊరుకొండ):** రైతులకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ ఊర్కొండ మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో చేపట్టిన రాస్తారోకోతో జడ్చర్ల – కోదాడ జాతీయ రహదారి మార్మోగింది. బీజేపీ మండల అధ్యక్షుడు రాజేందర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఆందోళనలో రైతులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రైతులకు రాత్రివేళ ఆరు గంటలు, పగటివేళ పది గంటల పాటు విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ జాతీయ రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు. విద్యుత్ కోతలతో వ్యవసాయ పనులకు తీవ్ర అంతరాయం కలుగుతోందని, వెంటనే సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ.. మండలంలోని రైతుల విద్యుత్ సమస్యలను అధికారులు తక్షణమే పరిష్కరించాలని అన్నారు. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ స్తంభాల సమస్యలను త్వరితగతిన పరిష్కరించి సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. రైతుల విద్యుత్ సమస్యలను పరిష్కరించడంలో అధికారులు విఫలమైతే మరోసారి పెద్ద ఎత్తున రైతులను సమీకరించి జిల్లా ఎస్ఈ కార్యాలయాన్ని ముట్టడిస్తామని జనార్ధన్‌రెడ్డి హెచ్చరించారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం బీజేపీ అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. ఈ రాస్తారోకోలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు లక్ష్మారెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు ఆంజనేయులు, పరుశరామ్, బ్రహ్మాచారి, వెంకటరెడ్డి, వెంకటేష్, శివ, శ్రీను, సుందర్‌రెడ్డి, రాములు, శేఖర్‌రెడ్డి, కిరణ్ నాయక్, పూర్ణ, వేణునాయక్, ప్రదీప్ గౌడ్, రాజు, సందీప్, మల్లేష్, గోపి తదితరులు పాల్గొన్నారు. రైతులు పెద్ద సంఖ్యలో హాజరై విద్యుత్ సమస్యలపై తమ నిరసన వ్యక్తం చేశారు.

# స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు.. ప్రజాస్వామ్యానికి అవమానం

**రాజ్యాంగ పదవుల గౌరవాన్ని కాపాడాలి**

**ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** అసెంబ్లీ స్పీకర్ వంటి అత్యున్నత రాజ్యాంగ పదవిలో ఉన్న వ్యక్తి పై ఓ ఎమ్మెల్సీ బూతులు తిడుతూ, అమర్యాదకరంగా మాట్లాడటాన్ని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తీవ్రంగా ఖండించారు. స్పీకర్‌ను కించపరిచేలా అసభ్య పదజాలం ఉపయోగించడం ప్రజాస్వామ్య వ్యవస్థకు, శాసనసభ గౌరవానికి అవమానకరమని ఆయన పేర్కొన్నారు..రాజకీయ విభేదాలు సహజమేనని, విధానాలపై విమర్శలు చేసుకునే హక్కు ప్రతి ఒక్కరికీ ఉందని ఎమ్మెల్యే అన్నారు. అయితే రాజ్యాంగ పదవిలో ఉన్న వ్యక్తిని వ్యక్తిగతంగా కించపరిచేలా మాట్లాడటం ఏ విధంగానూ సమర్థనీయం కాదని స్పష్టం చేశారు. దళిత సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి అత్యున్నత రాజ్యాంగ పదవిలో ఉన్నప్పటికీ ఆయనను అవమానించేలా మాట్లాడటం ఆందోళన కలిగించే అంశమని కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. దళితులు ఉన్నత విద్యను అభ్యసించి, వివిధ రంగాల్లో ఉన్నత స్థాయికి ఎదిగి, అత్యున్నత పదవులు అలంకరిస్తున్నప్పటికీ వారిపై వివక్ష, చిన్నచూపు, అవమానకర వ్యవహారశైలి కొనసాగడం దురదృష్టకరమన్నారు. స్వాతంత్ర్యం వచ్చి దశాబ్దాలు గడిచినా దళితుల పట్ల ఇలాంటి మానసిక వివక్ష కొనసాగడం బాధాకరమని అన్నారు. రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమానత్వం, గౌరవాన్ని కల్పించినప్పటికీ, దళితులు ఎంత ఉన్నత స్థాయికి ఎదిగినా వారిని చిన్నచూపు చూసే ధోరణి కొనసాగడం సమాజం ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అంశమని పేర్కొన్నారు. ఒక దళితుడు అత్యున్నత రాజ్యాంగ పదవిలో ఉన్నప్పుడు కూడా ఇలాంటి అవమానకర వ్యాఖ్యలకు గురికావడం కేవలం ఒక వ్యక్తిని అవమానించడం కాదని, దళిత సమాజం పట్ల ఉన్న వివక్షపూరిత మనస్తత్వాన్ని ప్రతిబింబిస్తుందని ఎమ్మెల్యే అన్నారు. ప్రజాప్రతినిధులు తమ హోదా, బాధ్యతలను గుర్తించి మాట్లాడాలని, పరస్పర గౌరవాన్ని పాటించాలని సూచించారు. రాజ్యాంగ పదవుల గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ప్రజాప్రతినిధిపై ఉందని కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. సదరు ఎమ్మెల్సీపై శాసనసభ నియమావళి ప్రకారం చర్యలు తీసుకోవాలని స్పీకర్‌ను ఎమ్మెల్యే కోరారు.

# కొండాపూర్ మండలంలో 26 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం



**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 07:** కొండాపూర్ మండలంలో మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన 26 మందిని సోమవారం ఘనంగా సన్మానించారు. మండల విద్యాధికారి శ్రీమతి ఎలిజబెత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఉత్తమ ఉపాధ్యాయుల సేవలను అభినందిస్తూ వారిని శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎంఈఓ ఎలిజబెత్ మాట్లాడుతూ.. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని, ఉత్తమ ఫలితాల కోసం వారు చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సౌమ్యశ్రీ, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎంలు, గజిటెడ్ సంఘం అధ్యక్షుడు సంజీవరావు, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, మండలంలోని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఫీజు బకాయిలపై బీజేపీ లడాయి

**అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న బీజేపీ నాయకుల ముందస్తు అరెస్టు**

క్రైమ్ మిర్రర్,సంస్థాన్ నారాయణపురం:- విద్యార్థుల ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచందర్ రావు పిలుపు మేరకు ఈరోజు అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్తున్న బీజేపీ సంస్థాన్ నారాయణపురం మండల అధ్యక్షులు సుర్వి రాజు గౌడ్ ,బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర నరసింహా గౌడ్,వంగరి రఘు ,జిల్లా నాయకులు భూస శీను,మండల ఉపాధ్యక్షులు సుర్వి వెంకటేష్ గౌడ్ ,యువమోర్చా మండల ప్రధాన కార్యదర్శి కట్కూరి శ్రీకాంత్ గౌడ్ ,ఓబీసీ మోర్చా మండల ఉపాధ్యక్షులు సుర్వి లింగస్వామి గౌడ్ ,నాయకులు సంగిశెట్టి లక్ష్మీనారాయణ,వీరమల్ల జంగయ్య గౌడ్ ,బూత్ అధ్యక్షులు సుర్వి సురేష్ గౌడ్,వంటల గణేష్ యాదవ్ నమస్తే లను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షులు సుర్వి రాజు గౌడ్ మాట్లాడుతూ… "విద్యార్థుల జీవితాలతో ఆడుకోవడం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రికి అలవాటుగా మారింది. విద్యార్థులకు రావాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం విడుదల చేయకుండా వారి విద్యా భవిష్యత్తుతో చెలగాటమాడుతోంది.



విద్యార్థుల ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేసి, వారి విద్యకు ఎలాంటి ఆటంకం కలగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. విద్యార్థుల పక్షాన, వారి భవిష్యత్తు కోసం పోరాడుతున్న భారతీయ జనతా పార్టీ నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడం సిగ్గుచేటు. ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలిపే హక్కును ప్రభుత్వం అణచివేయడం సరైన విధానం కాదు. విద్యార్థుల ఫీజు బకాయిలు విడుదల చేసే వరకు భారతీయ జనతా పార్టీ పోరాటం ఆగదు" అని సుర్వి రాజు గౌడ్ స్పష్టం చేశారు.

# భౌతిక దాడులకు దిగడం పిరికిపంద చర్య..పాల్వాయి స్రవంతి రెడ్డి

**ప్రజాప్రతినిధులకు రక్షణ లేకపోవడం విచారకరం**

**మహిళాలోకానికి తీవ్ర అవమానం**



మునుగోడు క్రైమ్ మిర్రర్: ప్రజాస్వామ్యంలో ప్రజాప్రతినిధులపై, ముఖ్యంగా మహిళా ప్రజాప్రతినిధులపై భౌతిక దాడులకు పాల్పడటం అత్యంత హేయమైన చర్య అని బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి రెడ్డి తీవ్రంగా ఖండించారు. సోమవారం బిఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలు మరియు నాయకులపై జరిగిన ఘటనను తీవ్రంగా ఖండించారు. తెలంగాణ సమాజంలో మహిళలకు విశేష గౌరవం ఉంటుందని, కానీ ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజల చేత ఎన్నుకోబడిన మహిళా ప్రజాప్రతినిధులకే రక్షణ లేకుండా పోవడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు.రాజకీయ విభేదాలు, భావప్రకటన స్వేచ్ఛను ప్రజాస్వామ్యబద్ధంగా ఎదుర్కోవాలి తప్ప, భౌతిక దాడులకు దిగడం పిరికిపంద చర్య అని మండిపడ్డారు. ప్రజాస్వామ్య వ్యవస్థను కాలరాసేలా మహిళా నేతలపై దాడికి పాల్పడిన గుండాలు,



దుండగులపై తక్షణమే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ దాడి కేవలం బిఆర్ఎస్ మహిళా ప్రజాప్రతినిధులపై జరిగిన దాడి మాత్రమే కాదని, రాష్ట్రంలోని మహిళా లోకానికి జరిగిన తీవ్ర అవమానమని స్రవంతి రెడ్డి పేర్కొన్నారు. మహిళా ప్రజాప్రతినిధులకు పూర్తి రక్షణ కల్పించాలని మరియు ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ప్రభుత్వాన్ని, పోలీసు యంత్రాంగాన్ని ఆమె కోరారు.

# మూడు గంటల వ్యవధిలో రెండు సాధారణ ప్రసవాలు

**నేరేడుచర్ల పీహెచ్‌సీ వైద్య బృందం సేవలకు అభినందనలు**

క్రైమ్ మిర్రర్, నేరేడుచర్ల: నేరేడుచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కేవలం మూడు గంటల వ్యవధిలో రెండు సాధారణ ప్రసవాలను విజయవంతంగా నిర్వహించి వైద్య సిబ్బంది తమ సేవా నిబద్ధతను చాటుకున్నారు. తల్లులు, శిశువులు ఆరోగ్యంగా ఉన్నట్లు వైద్య బృందం తెలిపింది. పీహెచ్‌సీ వైద్యాధికారి డా.పున్న నాగిని ఆధ్వర్యంలో నర్సింగ్,ఇతర సిబ్బంది సమన్వయంతో ప్రసవ ప్రక్రియను నిరంతరం పర్యవేక్షిస్తూ గర్భిణులకు సకాలంలో అవసరమైన వైద్య సేవలు అందించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో సురక్షితమైన సాధారణ ప్రసవాలు జరిగేలా బృందం సమర్థవంతంగా పనిచేసింది.ఈ రెండు ప్రసవాల నిర్వహణలో నర్సింగ్ ఆఫీసర్లు విజయలక్ష్మి, ఉపేంద్ర, అలాగే ఆశా కార్యకర్తలు సీత, మార్తమ్మ, జ్యోతి తదితర సిబ్బంది చురుకుగా పాల్గొని వైద్య బృందానికి సహకరించారు. నేరేడుచర్ల పీహెచ్‌సీలో అందుబాటులో ఉన్న 24 గంటల ప్రసూతి సేవలు గ్రామీణ ప్రాంత గర్భిణులకు ఎంతో ఉపయోగకరంగా మారుతున్నాయని స్థానికులు పేర్కొన్నారు. ప్రభుత్వ వైద్య సేవలపై ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించేలా పీహెచ్‌సీ సిబ్బంది అందిస్తున్న సేవలు అభినందనీయమని పలువురు ప్రశంసించారు.కేవలం మూడు గంటల వ్యవధిలో రెండు సాధారణ ప్రసవాలను విజయవంతంగా నిర్వహించిన డా. పున్న నాగిని, నర్సింగ్ ఆఫీసర్లు, ఆశా కార్యకర్తలు మరియు పీహెచ్‌సీ సిబ్బందిని పలువురు అభినందించారు.



# ప్రతిపక్ష గొంతు నొక్కే కుట్ర.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను అడ్డుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం!

**అసెంబ్లీకి వెళ్తున్న ఎమ్మెల్యేలపై పోలీసుల ఆంక్షలు.. ఖండిస్తూ గుండాల మండల కేంద్రంలో బీఆర్ఎస్ భగ్గుమన్న నిరసన**



క్రైమ్ మిర్రర్,యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో:- అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యేందుకు వెళ్తున్న బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలను పోలీసులు అడ్డుకుని అక్రమంగా అరెస్టులు చేశారని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ అప్రజాస్వామిక వైఖరిని, పోలీసుల దౌర్జన్యాన్ని నిరసిస్తూ గుండాల మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో తీవ్ర నిరసన చేపట్టారు. ప్రజల తరపున అసెంబ్లీలో ప్రశ్నించేందుకు వెళ్తున్న ప్రతిపక్ష ఎమ్మెల్యేలనే అడ్డుకోవడం కాంగ్రెస్ ప్రభుత్వ అసహనానికి నిదర్శనమని బీఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు. పతిపక్ష గొంతును నొక్కే ప్రతి ప్రయత్నానికి ప్రజలే సమాధానం చెబుతారు" అని బీఆర్ఎస్ నాయకులు హెచ్చరించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై తీసుకున్న చర్యలను తక్షణమే ఉపసంహరించుకోవాలని, ప్రజాస్వామ్య హక్కులను కాపాడాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై మండల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. నిరసన కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఎండి ఖలీల్ గడ్డమీది పాండరి సుద్దాల సర్పంచ్ మహోదయ ఆవుల శివకుమార్ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

# ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం వద్దు

**ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి త్వరితగతిన చర్యలు తీసుకోవాలి**

**అదనపు కలెక్టర్ పాండు**



సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 07: ప్రజావాణిలో ప్రజల నుంచి అందిన ప్రతి ఫిర్యాదు, వినతిని క్షుణ్ణంగా పరిశీలించి, సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని అదనపు కలెక్టర్ పాండు ఆదేశించారు. సోమవారం సంగారెడ్డి కలెక్టరేట్ గ్రీవెన్స్ హాల్‌లో నిర్వహించిన ప్రజావాణిలో జడ్పీ సీఈవో జానకిరెడ్డి, మైనార్టీ సంక్షేమ అధికారి వెంకటేశ్వర్లుతో కలిసి ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు.హాస్టల్ అడ్మిషన్లు, హౌసింగ్, పౌర సరఫరాలకు సంబంధించిన ఫిర్యాదులు అధికంగా వస్తున్నాయని, ఆయా శాఖల అధికారులు వాటి పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. రెవెన్యూ, హౌసింగ్, పెన్షన్లు, పంచాయతీరాజ్, పోలీస్, వ్యవసాయం, విద్య, వైద్య ఆరోగ్యం, పౌర సరఫరాలు తదితర శాఖలకు సంబంధించిన సమస్యలపై ప్రజలు వినతులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ రెవెన్యూ అధికారులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి, విద్యార్థులకు విద్యాభరోసా, పెన్షన్ల పెంపు, ఆటో కార్మికులకు ఆర్థిక సాయం తదితర హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.